

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 25, జూలై 2025 పేజీలు - 8


# మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లాలోని మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక. మూసి ప్రాజెక్ట్‌కు ఎగువ నుండి నిరంతరంగా నీరు వచ్చి చేరుతున్నందున ఈ నెల 25న ఉదయం 8 గంటలకు మూసి ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ప్రస్తుతం మూసీ నదిలోకి 1427 క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతున్నదని, ఈ నేపథ్యంలో, రిజర్వాయర్ నీటిమట్టం 645.00 అడుగుల పూర్తి స్థాయికి బదులుగా, 643.00 అడుగుల వద్ద నిర్వహించడానికి గాను నేడు ఉదయం 8:00 గంటలకు మూసి ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను ఎత్తి 1260 క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అందువల నల్గొండ జిల్లాలలోని మూసి నది పొడవునా ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నదిలోకి మనుషులను, పశువులను పంపవద్దని కోరారు. ముఖ్యంగా జిల్లాలోని కేతేపల్లి, మాడుగులపల్లి,మిర్యాలగూడ మండలాల్ పరిధిలోని బొప్పారం, కాసనగోడే, చీకటిగూడెం, కోత్తపేట, ఉప్పలపహాడ్, కొప్పోలె, భీమారం, అమంగల్, లక్ష్మీదేవిగూడెం, రావులపెం, రాజపేట, నర్సింహుల్‌గూడ, తక్కెలపాడు, కల్వపల్లి, అలగడప రాయన్‌పాలెం, ముల్కల్ కల్వ, కేశవాపూర్, తుంటుకుంటవిల్ల, వాడపల్లి, వజీరాబాద్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించండి

## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను కోరారు. గురువారం మినీ మీటింగ్ హాల్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి లో ఉన్న పనులపై సంబంధిత పంచాయతీరాజ్ ఇఇ, ఆర్ అండ్ బి ఇఇ, డిఇ, ఏఇలతో డబుల్ బెడ్ రూమ్‌ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్‌లో పైప్ లైన్లు, కరెంటు, డ్రైనేజీ, వంటి చిన్న, చిన్న మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటికి కరెంటు, నీటి సరఫరా కనెక్షన్లు ఇవ్వాలన్నారు. కరెంటు స్తంభాలకు కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి త్వరగా విద్యుత్ వచ్చేలా చూడాలన్నారు. డ్రైనేజీ, తదితర సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధన్వంతరి క్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం

8లో

### విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం...

# రైతుకు రూ.లక్ష క్రాప్ పంట నష్టం...?

- డబ్బులిస్తే జంపర్ కలుపుతాం లేదంటే కలుపం...?
- విద్యుత్ శాఖ అధికారులతో విసిగిపోతున్న రైతు
- రైతు కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ముట్టడి
- అధికారులు స్పందించి 11 కెవి లైన్‌ను యధావిధిగా కలపాలి..!



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఓ రైతుకు లక్ష రూపాయల క్రాప్ పంట నష్టం వాటిల్లిన ఘటన మండలంలోని కొంపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన నెల్లికంటి యాదయ్య తనకున్న సర్వే నంబర్ 65లో నాలుగు ఎకరాలు పొలంలో రైతుకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పొలంలో గత డిసెంబర్ 12, 2024 నాడు 11 కెవి జంపర్ కట్ చేశారు. దీంతో రైతు యాసింగి పంట వేసుకోవాలి 11 కెవి జంపర్‌ను యధావిధిగా కలపండి అని విద్యుత్ అధికారులను బతిమిలాడి,గత నెల జూన్ 24, 2025 నాడు మండల విద్యుత్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు.అయిన గాని ఇంత వరకు జంపర్ కలుపడం లేదని, విద్యుత్ శాఖ అధికార్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనీ గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడులకు వచ్చిన తన పార్టీ నాయకులకు చెప్పుకొని ఆ రైతు కన్నీరుమున్నీరు అయ్యాడు.దీంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడించినట్లు సమాచారం. రైతు నెల్లికంటి యాదయ్య తనకున్న సర్వే నెంబర్ 65లో నాలుగు ఎకరాలు పొలంలో వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నాడు. ఆరుగాలం కష్టపడి పండిస్తే గాని డొక్కాడని పరిస్తితి. తన పొలంలో 11 కెవి జంపర్‌ను కట్ యధావిధగా కలుపక పోవడంతో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో ఒక క్రాప్ పంట ఒక రూ.లక్ష రూపాయలు నష్టపోయి అప్పుల కుబిలోకి వెళ్లాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.11 కెవి జంపర్ ఎప్పుడు కలుపుతారని సంబంధిత విద్యుత్ అధికారులకు రైతు

మిగతా 2లో

### కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో

# దేవాలయాల పునరుద్ధరణకు 2.80 కోట్ల మంజూరు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలోని పలు దేవాలయాల మరమ్మత్తులు, పునరుద్ధరణలకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు, అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పలు దేవాలయాలకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా దేవాదాయ శాఖా సి.జే. ఎఫ్ నుండి 2 కోట్ల 80 లక్షల నిధులు విడుదల చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి తెలియజేశారు. హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజుర్నగర్ మండలం లింగగిరి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంకు 48 లక్షల 50 వేలు, కరక్కాయలగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంకు 50 లక్షలు, పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారమచంద్రస్వామీ ఆలయంతో పాటు శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేస్వర ఆలయంకు 50 లక్షలు మంజూరు అయ్యాయి అని, అదే విదంగా ఉత్తమ్ పద్మావతీ ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండల కేంద్రంలోనీ శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంకు 25 లక్షలు, మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంకు 25 లక్షలు, అదే మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర ఆలయం కు 25 లక్షలు, కోదాడ మండలం గణపవరం గ్రామంలోనీ శ్రీశ్రీశ్రీ వర వర రంగనాయక స్వామి దేవాలయంకు15 లక్షలు, అదే మండల పరిధిలోని తమ్మరబండ పాలెం గ్రామంలోనీ శ్రీశ్రీశ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు 25 లక్షలు, నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోనీ శ్రీశ్రీశ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంకు 25 లక్షల చొప్పున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు అని తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో దేవాలయాల మరమ్మతులు వెంటనే మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి నిధులు విడుదల చేయించడం పట్ల ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించండి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వేలిమినేడు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పీక వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ఎన్నికల ప్రబారి నూకల వెంకట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మైల నరసింహ, పొట్లపల్లి నరసింహ, గరిసె నరేష్, పున్న విష్ణు, లింగస్వామి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో పోస్టర్ ఆవిష్కరణ



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చేపూరు గ్రామంలో తలపెట్టిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ తేదీ 04-08-2025 సోమవారం సా.3:15 గం:నీలకు మహోత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహాల కమిటీ చైర్మన్ మారపాక నరేందర్ మాదిగ, కొమ్ము సుదర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ గుర్రంపోడు, గణేష్, గౌరవ సలహాదారుడు బీపంగి యాదయ్య, కొండమిది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో మహిమాన్వితం కాలభైరవ ఆలయం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సైదాపురం గ్రామ పరిధిలోని కాలభైరవ ఆలయం ఎంతో మహిమాన్వితమైనదని ఈ ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆయన ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత చెడు మార్గాల బారిన పడుతున్నారని ఆధ్యాత్మిక మార్గంలో పయనించి ప్రతినిత్యం దైవ దర్శనం చేసుకుంటూ ఉంటే సన్మార్గంలో పయనించవచ్చని అన్నారు. చెడు అలవాట్లను చెడు మార్గంలో వెళ్లడాన్ని నివారించేందుకు దైవం ఆధ్యాత్మిక మార్గం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. శ్రీ బోధనంద స్వామి వారు ఆధ్యాత్మిక రంగంలో ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన ఏర్పాటు చేసిన బోధనంద ఆశ్రమంలో గోశాలలో అనేక గోవులను రక్షిస్తూ గోరక్షణ చేస్తున్నారని అదేవిధంగా ఇక్కడ కాలభైరవ స్వామి వారు ఎంతో మహిమాన్వితమైన ఆలయంగా వెలుగొందుతుందని అన్నారు. ఈ ఆశ్రమంలో మాందీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బోధనందస్వామి అదేవిధంగా స్థానిక నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలి

## టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బిక్షమయ్య



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కస్తూరిబా బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో అవుట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలి టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బిక్షమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ సంఘాల పోరాట సంఘం కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి విన్నవించుటకై మండల తహసిల్దార్ గుగులోతు దేశ్యనాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీసం మూల వేతనం కోసం,ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు సమ్మె కాలానికి జీతం చెల్లించడం, సిపిఎస్ రద్దు కోసం, మోడల్ స్కూల్లో నెలకొన్న అనే సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సీనియర్ నాయకులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, శ్రీశైలం, మధుకర్, మోడల్ స్కూల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చిలువేరు మహేష్, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మి, సతీష్ పాల్గొన్నారు.


# ఆర్టీసీని లాభాల బాటలో తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - బర్రె జహంగీర్



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : ఆడబిడ్డలకు 200 కోట్ల ఉచిత బస్సు ప్రయా ణాలతో పూర్తి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థకు 6680 కోట్లతో ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్టాండ్‌లో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజే శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా డిసెంబర్ తొమ్మిదవ తేదీన మహాలక్ష్మి పథకం ప్రారంభిం చడం జరిగింది. నాటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలు 200 కోట్ల ఉచిత ప్రయాణం పూర్తి చేసుకుని నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థకు 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా చెల్లించిన సందర్భంలో ఉచిత ప్రయాణం చేసిన మహిళ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మహాలక్ష్మి ఉచిత బస్సు పథకాన్ని విజయవంతం చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అనునిత్యం ఆర్టీసీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం హర్షణీయమన్నారు.ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులను ఉపాధి కల్పన కోసం పెట్రోల్ బంకులు మంజూరు చేయడం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి మహిళలను యజ మానులుగా చేయడం గొప్ప విషయమని, మహిళల కోసం గ్యాస్ 500 రూపాయల సబ్సిడీతో ఇవ్వడం, రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను మహిళల పేరు మీద తీసుకొచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమ రవీందర్ రెడ్డి, కాల్య నాగరాజ్, గుమ్మడల్లి రమేష్, సిరికొండ శివకుమార్, పిట్టల శేఖర్ పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక




భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా శెట్టి పవన్ యాదవ్ గౌరవ అధ్యక్షులుగా పబ్బాల రమేష్, వంశరాజ్ ముఖ్య సలహాదారులుగా శెట్టి గోపాల్ యాదవ్ చుక్కల శంకర్ యాదవ్ ఉపాధ్యక్షులుగా కొసన మహేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా సుక్కల శ్రీశైలం యాదవ్, కార్యదర్శిగా శెట్టి అశోక్ యాదవ్, కోశాధి కారిగా నోముల శ్రీశైలం యాదవ్, సహాయ కోశాధికారిగా మాటూరి శంకర్ గౌడ్ కోఆర్డినేటర్స్‌గా కోట ఉపేందర్ మాదిగ, ఏశబోయిన శ్రీకాంత్ యాదవ్ ప్రచార కార్యదర్శిగా తోటకూరి వెంకటేష్ యాదవ్‌లను యూత్ అసోసియేషన్ సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శెట్టి పవన్ యాదవ్ మాట్లాడుతూ యూత్ సభ్యులు నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, యూత్ అభివృద్ధిలో సభ్యులందరూ భాగస్తులు కావాలని తెలియజేస్తూ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గౌరవ అధ్యక్షులు పబ్బాల రమేష్ వంశరాజ్ మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో యువకులకు ప్రజలకు సహాయపడే అనేక సేవా కార్యక్రమాలు అలాగే యువతను సరియైన దారిలో వెళ్లే విధంగా కార్యక్రమాలు చేపట్టి యూత్ అభివృద్ధిలో ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు రూ.లక్ష క్రాప్ పంట నష్టం...?

(మొదటిపేజీ తరువాయి)

ఎప్పుడు ఫోన్ చేసిన రేపు మాపు అని కలయాపన చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు.డబ్బులు ఇస్తే జంపర్ యధావిధిగా కలుపుతామని చెప్పడం శాఖలే మచ్చతెచ్చేలా ఉందన్నారు.ఇప్పటికే గ్రామానికి చెందిన ఓ రైతు లూజు లైన్ కింద రెండు కరెంట్ స్తంభాలను వేయమంటే అధిక మొత్తంలో డబ్బులు తీసుకుని వేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇప్పుడు మళ్ళీ వానకాలం వచ్చింది పంట వేసుకుందామంటే ఇంత వరకు కూడా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదనీ అగ్రం వ్యక్తం చేస్తున్నాడు.ఇకనైనా వెంటనే మండల, జిల్లా అధికారులు స్పందించి రైతు యాదయ్య పొలంలో విద్యుత్ అధికారులు కట్ చేసిన 11 కెవి జంపర్ యధావిధిగా కలిపి ఆదుకోవాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఎందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చండూరు మండలం బంగారు గడ్డకు చెందిన షేక్ యాసిన్ మియా (70) గత 20 సంవత్సరాల క్రితం ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో మిఠాయి, గాజుల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా బుధవారం సాయంత్రం తన మిఠాయి బండి వద్ద నుంచి రోడ్డు దాటుతున్న క్రమంలో అదే సమయంలో నల్గొండ మండలం బుద్ధారం గ్రామానికి చెందిన చిలకల అనిల్ బైక్‌ను యాసిన్‌కు బలంగా ఢీకొట్టాడు. దీంతో యాసిన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యాసిన్ మియా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కుమారుడు రఫీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

### కుమ్మర్ల శ్రావణమాసం

# తొలి బోనాల జాతరను విజయవంతం చేయండి

### బోనాల జాతర చైర్మన్ ఏడుకొండల వెంకటేశం



కుమ్మర్ల శ్రావణమాసం తొలి బోనాల జాతర తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం ధర్వేశిపురం గ్రామంలో ఈనెల 27న జిల్లావ్యాప్తంగా కుమ్మర్ల శ్రావణమాసం తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలని బోనాల జాతర చైర్మన్ ఏడుకొండల వెంకటేశం పిలుపునిచ్చారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో శాలివాన సంఘంలో కుమ్మరి శాలివాన సంఘం నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తొలి బోనాల జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మర్ల శ్రావణమాస తొలి బోనాల జాతరను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మర్లు అధిక సంఖ్యలో హాజరై తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సత్తయ్య, మునుగోడు కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడు దొమ్మాటి నరసింహ, యాసరాణి శ్రీను, యాసరాణి సత్యనారాయణ, దొమ్మాటి లింగస్వామి, దొమ్మాటి నాగేష్, దొమ్మాటి రాజు,ఖమ్మంపాటి అంజయ్య, ఏరుకొండ అంజయ్య, ఏరుకొండ స్వామి, కట్కూరి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు చండూరు వ్యవసాయ అధికారి చంద్రిక తనిఖీ



చండూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎరువుల షాపులను మండల వ్యవసాయధికారి ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది. ఇందులో భాగంగా ఎం.ఆర్. పి. ధరలకే ఎరువులు విక్రయించాలని, స్టాక్ బోర్డ్స్ అమర్చాలని, రైతులకు బిల్స్ ఇవ్వాలని, యూరియా అమ్మకాలు ఈ పాస్ మెషీన్ ద్వారానే జరగాలి, ఫిజికల్ స్టాక్ మరియు ఈ పాస్ స్టాక్ ఒకే విధంగా ఉండాలని సూచించింది. అలాగే ఎరువుల సంబంధిత సమస్యలను టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 18004251442కి ఫిర్యాదు చేయవచ్చని తెలియ చేయటం జరిగింది.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



కనగల్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూపీఎస్సీ ఆధ్వర్యంలో మూడు దశల పోరాటాలు కార్యక్రమంలో భాగంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ పద్మకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల బాధ్యులు ఎండి సాహిబుద్దీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాటాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దశల వారి పోరాటంలో తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు సమర్పించామని ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో ధర్నాలు నిర్వహిస్తామని ఆగస్ట్ 23న హైదరాబాదులో రాష్ట్రస్థాయి మహాధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయులు ప్రమోషన్లు బదిలీ షెడ్యూల్ను తక్షణమే విడుదల చేసి ఈ నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అర్హత లేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను ప్రతి రెవిన్యూ డివిజన్ కు జప్టిటి డిఈఓ ను నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలకు 5 571 టీఎస్ హెచ్ఎం పోస్టల్ మంజూరు చేయాలని పండిట్ పీఈటి అప్గ్రేడేషన్ ప్రక్రియను పూర్తయినందున జీవో 2, 3, 9, 10లను రద్దుచేసి జీవో 11, 12 ప్రకారం సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని వివిధ జిల్లాలో జరిగిన పైవి డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలన్నారు. కేజీబీవీ టిఆర్ఎస్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని మోడల్ స్కూలు గురుకుల సిబ్బందికి 010 పద్ధతి కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఆశ్రమ పాఠశాలలో పండితు పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని ఉపాధ్యాయులను పర్యవేక్ష అధికారులుగా నియమించాలనే ఉత్తరలను ఉపసంహరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు విద్యారంగంలో ఎన్జీవో జోక్యాన్నే నివారించాలని అన్ని జిల్లాలకు సానిటేషన్ గ్రాండ్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానయ్య, రవీందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

డిండి, మేజర్‌న్యూస్ : బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం డిండి మండల కంద్రంలో ని రాజీవ్‌చౌక్ వద్ద ఘణంగా వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య నాయకులుగా హాజరైన రాష్ట్ర నాయకులు వడ్త రమేష్ నాయక్ స్తానిక నాయకులతో కలిసి కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతు, బిఆర్‌యస్ పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని వారిని ఎల్లవేలల కపాడుకుంటామని అన్నారు. పార్టీని కపాడవలిసిన బాద్యత ముఖ్యంగా యువ కార్యకర్తలపై వుందని వారు పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తింపు తప్పకుండా వస్తుందని అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కెటియార్ మరిన్ని పదవులు పోంది పార్టీకి, రాష్టానికి సేవలు చేయాలని ఆకాంశించారు. అనంతరం కార్యకర్తలకు పండ్లు స్వీట్లు పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాఘవాచారి, డిండి టౌన్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు, తిరుపతయ్య, రషీద్, గుర్రం సురేష్, జయవర్దన్, పున్న లింగమయ్య, పీర్‌మహ్మద్, తదితరులు పాల్గోన్నారు.



### ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని

# తహసీల్దార్‌కి వినతి పత్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాలలో మొదటి దశ కార్యక్రమంలో భాగంగా గురువారం మునుగోడు మండల ఇంచార్జి తహసిల్దార్ నేలపట్ల నరేష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్పిసి జిల్లా నాయకులు కే.రత్నయ్య, గేర నరసింహలు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా మండల తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హతలేని డీ.ఈ.ఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డి.ఈ.ఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈ.ఓ నూతన మండలాలకు యం.ఈ.ఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. జి.ఒ 2,3,9,10 లను రద్దు చేసి జి.ఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల యుఎస్పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు పెరిక నరసింహ, కల్లూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి తరం కొరకు ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలి

### డాక్టర్ స్రవంతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రేపటి తరం కొరకు ప్రతి ఒక్కరు పచ్చని చెట్లను నాటాలని పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనమహోత్సవం సందర్భంగా పచ్చని మొక్కలను బుధవారం నాటినారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ రేపటి తరం కొరకు ,మన పిల్లల భవిష్యత్తు కొరకు, రేపటి ప్రకృతి కొరకు, ప్రతి ఒక్కరు బాధ్యతగా వనమోత్సవం నర్సరీలలోని మొక్కలను గ్రామాలలో నాటాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న గ్రౌండ్లో భారీగా పచ్చని మొక్కలను నాటారు. ఎంపీడీవో ఏ.అంజయ్య మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలో పెంచిన మొక్కలను ఇండ్ల ముందల కానీ ఇంటి ఆవరణలో కాలి స్థలాలలో నాటి పెంచే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రవి, ఈసీ ఏక స్వామి, మహేష్, కవిత, సూపర్వైజర్ సైదమ్మ, జానకమ్మ, స్టాఫ్ నర్సులు సుజాత, అనిల్, టి.రాజు, ఎల్‌డిసి సృజన, ఏఎన్ఎం వీరమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకట రమణ, ఆశా వర్కర్లు కవిత, వెంకటరమణ, సుజాత, భద్రమ్మ, పద్మ, కరుణ పాల్గొన్నారు.

# శరవేగంగా గ్రామపంచాయతీ మూవీ షూటింగ్

## హీరోయిన్ రాశిపై కీలక సన్నివేశాలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : గ్రామీణ రాజకీయాల నేపథ్యంలో తెరకెక్కుతున్న గ్రామపంచాయతీ మూవీ షూటింగ్ మండలంలో శరవేగంగా సాగుతోంది. సురిగి వెంకట్ శరణ్ గౌడ్ దర్శకత్వంలో రూపు దించుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలు వెంకేపల్లి గ్రామంలో చిత్ర బృందం పలు సెట్టింగులను ఏర్పాటు చేశారు. గురువారం సీనియర్ హీరోయిన్ రాశి, హీరోయిన్ దివిజ ప్రభాకర్ లపై దర్శకుడు వెంకట్ పలు సన్నివేశాలు చిత్రీకరించారు. అనంతరం డైరెక్టర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చదువుకున్న యువత గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తే జరిగే పరిణామాలు పెత్తందారులను ఎదిరించి యువత గ్రామ ప్రజ లను చైతన్య పరుస్తూ ఎన్నికల్లో ఎలా విజయం సాధిస్తారనే కథాంశంతో సినిమా రూపొందుతుందని ఆయన తెలిపారు. శ్రీకర స్టూడియో బ్యానర్ పై ప్రియతమ్, కో ప్రొడ్యూసర్ శ్రీధర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో, కో- యాక్టర్ నర్సిరెడ్డి, చిత్రం శ్రీను, పెంట్యాల అశ్విని, జబర్దస్త్ యాంకర్ అనసూయ, డిఓపిగా భాస్కర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసి పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## ఎస్ఐ కస్తాల గోపికృష్ణ




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మూసి పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలి మూసి ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండా లని పెన్‌పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మన సాక్షి దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ మూసి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల మూసి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుందని, ప్రస్తుతం మూసి రిజర్వాయర్ లోకి 1427 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని ఆయన తెలిపారు. వరద వచ్చి చేరుతున్న కారణంగా శుక్రవారం ఉదయం ప్రాజెక్టు యొక్క రెండు క్రస్ట్ గేట్ల నుంచి 1260 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. రిజర్వాయర్‌లోకి వచ్చే వరద ప్రవాహం పెరిగినట్లయితే తధనుగుణంగా ప్రాజెక్టు తలుపులు తెరవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పెన్ పహాడ్ మండలం లోని ఈ క్రింది మూసీ నది పరివాహక ప్రాంత గ్రామస్తులందరూ జాగ్రత్తగా ఉండాలని, మూసీ నదిలోకి రాకపోకలు జరుపవద్దని, తమ పశువులను నీటిని తాపడం కోసం గాని ఏటిలోకి తీసుకుపోవద్దని ఆయన రైతులను హెచ్చరించారు. నాగులపాడు, అనాజపురం, అనంతారం, దోసపాడు, ఈ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మూసిఏరు లోనికి వెళ్లొద్దని పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తాల గోపి కృష్ణ హెచ్చరించారు. మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు విద్యుత్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు తెలిపినారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటితో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు 39 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.39,04,524 విలువగల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను9 గురువారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి నరసింహారావు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి రాపోలు నరసయ్యలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మచ్చ శ్రీను, వీరయ్య, కొణతం ఆదిరెడ్డి, రంగారెడ్డి, పెద్దపంగ అజయ్, ప్రవీణ్, పాల్వాయి కృష్ణమూర్తి, వినోద్, మనోజ్ కుమార్, అజయ్, కొండల్, రాములు, రూపావత్ మంగయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే సినిమా హరిహర వీరమల్లు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః చరిత్రలో నిలిచిపోయే సినిమా హరిహర వీరమల్లు అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలో శ్రీవెంకట్రామ థియేటర్‌లో అంగరంగ వైభవంగా రిలీజ్ అయిన పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు విజయవంతం అయినందున అభిమానులు థియేటర్ వద్ద కేక్‌కట్ చేసి, పాలాభిషేకాలు చేసి టపాసులు కాల్చి సందడి వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహర వీరమల్లు చిత్రం చరిత్రలో భారతీయులు పడిన కష్టాలను, హిందూ దేవతలకు పూజలు చేయాలని, నివసించాలన్న భయపడే పరిస్థితిని హిందూవుల వేదన, భారత సంపద దోపిడిని సినిమాని కళ్లకు కట్టినట్లు చూపించారని, దౌర్జన్యాన్ని ఎదురించిన యోధుల పరాక్రమం,సనాతన ధర్మం గొప్పతనం గురించి తెలియజేయడం జరిగిందని చెప్పారు. పవన్ కళ్యాణ్ ఈ సినిమాను తన భుజలపై వేసుకుని ముందుకు వెళ్లారని, ఒక వీరుడులా కనిపించారని, తన కెరియర్‌లో భారతదేశ సినిమా చరిత్రలో ఒక గొప్ప సినిమా అని చెప్పారు. కార్యక్రమంలో వాసు నాయుడు, కొమ్మురాజు శ్రీను, నాగ చారి, సాయిచరణ్, అంజి, రాకేష్, మహేష్, అభిమానులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని సర్వారం గ్రామంలో పారిశుద్ధ చర్యలు చేపట్టి సీజనల్‌లో వైరల్ జ్వరాలు రాకుండా దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామప్రజలు పంచాయతీ కార్యదర్శి నాగరాజును గురువారంకోరారు.ప్రత్యేక వనరుల కోసం గ్రామంలో నెలకొన్న సమస్యలు మండల,జిల్లా అధికారుల దృష్టికి తీసుకవెళ్లాలన్నారు. కార్యక్రమంలో చింతకాయల నాగేశ్వరరావు, కొమరాజుభాస్కర్‌జయమ్మ,చంద్రకళ,జానకమ్మ, పున్నమ్మ,కోటయ్య, వీరబాబు,రమేష్, బాలసైదులు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకవ చ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియూ పట్టణ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో కార్మికులంతా ఏకతాటిపై నిలబడి మరో దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డును మార్పులు చేయకుండా అమలు చేయాలన్నారు. ఆగస్టు 1వ తేదీన జరిగే సిఐటియూ మండల మహాసభను భవన నిర్మాణ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు బుక్స్, బ్యాగులు పంపిణీ

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలోని చౌల్లగూడెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు కోరిన వెంటనే స్పందించిన సిఐ నరసింహ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బుక్స్, బ్యాగులు, బూట్లు, టై, బెల్టు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ నరసింహ మాట్లాడుతూ ఈ గ్రామంలో పుట్టి ఈ స్కూల్లో చదువుకోని ఈ స్థాయిలో ఉన్నాను అంటే నాకు చదువు నేర్పిన గురువులైన వారిని నేనేప్పుడు మరిచిపోనని అన్నారు. నా గ్రామ పాఠశాలను మరిచిపోనని ఎప్పుడు ఏ అవసరం వచ్చిన నాకు చరవాణి ద్వారా గాని ఎవరి ద్వారా అయినా సమాచారం ఇస్తే దానిపై స్పందించి నాకు తోచిన సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి సుందర్, మాజీ ఉప సర్పంచ్ మంటిపల్లి రామచంద్రు, అంజయ్య పిల్లి గంగయ్య, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య విద్యామందిర్‌లో గోరింటాకు వేడుకలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఆషాడ మాసం ముగింపు సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో గురువారం గోరింటాకు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు గౌరీదేవి పూజతో పాటు మైదాకు చెట్టు, రోలుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సహజసిద్ధమైన గోరింటాకు ఆకులను రోట్లో వేసి మెత్తగా నూరి పాటలు పాడుతూ ఒకరి చేతులకు మరొకరు విభిన్న ఆకృతులలో గోరింటాకును అలంకరించుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ గౌరీదేవికి ప్రీతిపాత్రమైన గోరింటాకును ఈ నెలలో ఒక్కసారైనా పెట్టుకోవడం సనాతన ధర్మంలో ఆచారంగా వస్తుందన్నారు. గోరింటాకు చేతులకు అలంకరిం చుకుంటే అందంగా కనిపించడంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటామని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య అనుబంధం మరింత పెరుగుతుం దని తెలిపారు. గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, మునుకుంట్ల వేణు, కోనేటి యాదగిరి, పొలిమేర మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోను ఘన సన్మానం గ్రామీణ వైద్యులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల పరిషత్ అధికారిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లెంకల గీతా రెడ్డికి గ్రామీణ (ఆర్.ఎం.పి, పిఎంపి) వైద్యులు గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ఘనంగా శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ఎంపీవో వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు తునికి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ తనిఖీ

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం లోని వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లగొండ డిఎం అండ్‌హెచ్ఓ పుట్ట శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్, ఫార్మసీ, ఓపి లతోపాటు రికార్డులను పరిశీలించారు. ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్లతో మాట్లాడుతు ప్రతి రికార్డ్‌ను జాగ్రత్తగా చేయాలని హెచ్చరించారు. వైద్యాధికారి యూ.నరసింహతో సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లతో మాట్లాడుతూ వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని దోమలతో వచ్చే జ్వరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన వేడుకలు మిర్యాలగూడ టౌన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారి కేకును మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించి కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అదేవిధముగా ఆ భగవంతుడు వారి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రాబోయే కాలములో తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నేరేవేర్చే దాంట్లో ప్రధాన భూమిక పోషించాలని దేవుణ్ణి ప్రార్దించారు కార్యక్రమములో దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, ఏం.డి యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, మగ్దుం భాష, ఇలియాస్, మాజీద్, ధనావత్ బాలాజీ నాయక్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, పోకల రాజు, కట్ట మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బొగ్గు జానయ్య, ఎండి షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, ఐల వెంకన్న, పేరాల కృపాకర్రావు, గంధం సైదులు, కొత్త మర్రెడ్డి, శిరసనగండ్ల ఈశ్వర చారి, దైద వెంకటేష్, సాదినేని శ్రీనివాసరావు, పూనాటి లక్ష్మీనారాయణ, అన్నపర్తి గంగాధర్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, తిరందాసు విష్ణు, అంజనరాజు, కనకయ్య, షహనాజ్ బేగం, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధనమ్మ, స్వర్ణలత, బాచి, మీసాల జగదీష్, పీసీకే ప్రసాద్, లాలు అహ్మద్, కొండారపు బ్రదర్స్, నాగేంద్ర చారి, గయాస్, పద్మశెట్టి కోటేశ్వరరావు, చిన్నం రమేష్ బాబు, అంజి, చిన్న, కోలా రామస్వామి, బాలాజీ నాయక్, ముని, బల్లెం అయోధ్య, గంటా శ్రావణ్ రెడ్డి, గంగుల బిక్షం, గోపాలరావు, గౌరీ శ్రీనివాస్, ఎలుగుబెల్లి నాగరాజు, నాగరత్నం, విక్టర్, బారెడ్డి అశోక్ రెడ్డి, సాయన్న, రవీందర్ నాయక్, దుర్గాప్రసాద్, శ్యాంసుందర్ రెడ్డి, లింగరాజు, భీమ్లా నాయక్, జక్కా నాగేశ్వరరావు, ఎర్ర శ్రీను, బాల సత్యనారాయణ, హరిబాబు, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాము, రఫీ బాయ్, చందు యాదవ్, చింటూ, తిరుమలగిరి వజ్రం, నరేష్, కొంచెం రాజ్ కుమార్, శ్రీనాథ్, సాయి, సంతోష్ రెడ్డి, జానకి రెడ్డి, ఏసు, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్‌నగర్, గోడుకొండ్ల నాగార్జునసాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై కేటీఆర్ జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు, పులి రాజ్ గౌడ్, మల్లోజు గోపి, రామకృష్ణ, గోవర్ధనాచారి, లాలూ గౌడ్, మల్లయ్య, ఇలియాస్, శంకర్, పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.




***చింతపల్లి :*** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ నాయకుడు కేటిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ



రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి విచ్చేసి కేకు కటింగ్ చేసి కేటిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేసిన కల్వకుంట్ల తారక రామారావు నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని సాయి నాథుడుని కోరుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ రైసాస మండల కన్వీనర్ ఉజ్జయిని విద్య సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, ఉజ్జయిని రఘురాం రావు, వందనపు ఆంజనేయులు, యం.ఖాలేద్, ఎర్ర వెంకటయ్య, నల్ల శంకర్, బిఆర్ఎస్ నాయకులు రామవత్, కొండల్ నాయక్, కుంభం శ్రీశైలం గౌడ్, నాదిరి శ్రీశైలం, బాదేపల్లి నీరంజన్, దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహాన్, తంగేళ్ల శ్రీనివాస్, జక్కుల వెంకటయ్య, సిమర్ల శ్రీను యాదవ్, రమావత్ మాంత్య నాయక్, మాచర్ల శ్రీశైలం, ఉడుత శంకర్, ఆరెకంటి జంగయ్య, దాచేపల్లి మధు, ఆరెకంటి మురళి, ఉప్పల యాదయ్య, బిచ్యనాయక్, చందర్ నాయక్, దస్రు నాయక్, నాగేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్ డే వేడుకలను




యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ముందుగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని కేటీఆర్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు కొండకింద వైకుంఠ ద్వారం వద్ద కేకులు కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ మరింతగా బలోపేతం అవుతుందని అన్నారు. రానున్న కాలంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వేధిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ను వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల పలు సభలలో ప్రకటించారని తాము పింక్ బుక్కులో తమను వేధిస్తున్న అధికారుల పేర్లు రాస్తున్నామని అన్నారు. తమ అధికారంలోకి వచ్చాక వారికి తిరిగి తగిన విధంగా బహుమతి అందజేస్తామని అన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులకు, ఉన్నతాధికారులకు నరసింహస్వామి వారి జ్ఞానోదయం కలుగజేయాలని కోరుకున్నామని అన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నామని అన్నారు. పోలీసులు ఇకనైనా తమను వేధించడం మానుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సోషల్ మీడియా వారియర్స్, నాయకులు, కార్యకర్తలు యాదగిరిగుట్టకు వచ్చి స్వామివారిని దర్శించుకుని కేటీఆర్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారని గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఆలేరు నుండి పలువురు అభిమానులు పాదయాత్రగా యాదగిరిగుట్టకు చేరుకొని గొంగిడి మహేందర్ రెడ్డిని కలిశారు. కేటీఆర్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా వారు యాదగిరిగుట్టకు చేరుకోవడం పాదయాత్రగా రావడం అభినందనీయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, నాయకులు గడ్డమీది రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, పాపట్ల నరహరి, ముక్కెర్ల సతీష్ యాదవ్, నరసింహారెడ్డి, గడ్డం చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు



జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి విచ్చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు చెప్తూ భువనగిరి నియోజకవర్గానికి 10 సంవత్సరాలు కేటీఆర్ హెచ్ఎండిఏ నిధులను అత్యధికంగా ఇవ్వడం జరిగిందని భువనగిరి మున్సిపల్ మరియు పోచంపల్లి మున్సిపల్‌లోని అన్ని వార్డులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్లకు, భువనగిరి పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఐటీ రంగంలో ముందు వరుసలో ఉంచారని, కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి కేటీఆర్‌కి జన్మదిన కానుకగా భువనగిరి నియోజకవర్గం నుండి ఇద్దామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీల ఓం ప్రకాష్ గౌడ్, నాయకులు మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, నువ్వుల సత్యనారాయణ, అబ్బగాని వెంకటేష్, కాజా అజిముద్దీన్, కడారి వినోద్, కుశంగల రాజు, చేన్న మహేష్, దిడ్డికాడి భగత్, తుమ్మల పాండు, బర్రె రమేష్, తాడూరు బిక్షపతి, వెల్దుర్తి రఘునందన్, జడల యాశిల్ గౌడ్, ఎక్బాల్ చౌదరి, కస్తూరి పాండు, కంచి మల్లయ్య, ర్యాకల శ్రీనివాస్, సుధాకర్, ఖాజాం, గాదె శ్రీనివాస్, ఇస్మాయిల్, ముజీబ్, కాలేరు లక్ష్మణ్, అంకర్ల మురళి, ధనుంజయ గౌడ్, పెంట నితీష్, నాగారం సూరజ్, యాస సంతోష్, శాగంటి నరసింహ, గుర్రాల శ్రీశైలం, సైదులు, ఇండ్ల శ్రీనివాస్, నర్సింగరావు, నిలగొండ శివ, మల్లికార్జున్, అశోక్, శ్రీశైలం, చిన్న, ప్రవీణ్, మధు, హీరేకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

***అడ్డగూడూరు :*** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అడ్డగూడూర్ మండల బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా బాణ సంచాలు కాల్చి మిఠాయిలు పంచి కేకును కట్ చేసి తారక రామారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మాజీ యంపిపి దర్శనాల అంజయ్య , పోన్నల వెంకటేశ్వర్లు, పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, మాథాను ఆంథోని, బిసి సెల్ మండల అధ్యక్షులు కడారి సైదులు ,నాయకులు పాశాం విష్ణువర్ధన్ రావు, పట్టణశాఖ అధ్యక్ష కార్యదర్శులు నాగులపెల్లి దేవగిరి,గజ్జెల రవి ,వడకాల రణధీర్ రెడ్డి, పరమేష్ గూడెపు ,బాలెంల బాబు మహజన్, జక్కుల యాదగిరి , బిఆర్ఎస్ మండల నాయకులు కన్నేబోయిన ఎలేంధర్,పూజారి సైదులు, పురుషోత్తంరెడ్డి, అయోధ్య, కుమారస్వామి, పరమేష్, పరుశరాములు, అబ్బులు, నర్సింహ, కిరణ్, మహేందర్, మల్లేష్, సోమయ్య, భాస్కర్‌రెడ్డి, వీరస్వామి, దావిద్, నర్సిరెడ్డి, నరేష్, వెంకన్న, సురేష్, రఘు, నరేందర్, భరత్, రామక్రిష్ణ, రాజు, సతీష్, దయాకర్, చైతు, గణేష్, శ్రీధర్, నరేష్, సోమయ్య, చింటు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాదర్ ఆఫ్ తెలంగాణ అయితే ఆయన తనయుడు, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ అభివర్ణించారు. గురువారం కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకి సేవ చేయాలన్న సంకల్పం కేటీఆర్‌లో మరింత పెరగాలని మండల పార్టీ తరుపున ఆశిస్తున్నామని పేర్కొన్నారు. భగవంతుడి దీవెనలతో కేటీఆర్ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్, ఏడవల్లి సురేష్ కుమార్,ఈడ శరత్ బాబు, తాజా మాజీ ఉప సర్పంచ్‌లు జంగిలి సాంబయ్య, ఎల్లంకి యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షులు పూల వెంకటేష్, ఐతగోని శేఖర్, డోకూరి వేణుగోపాల్ రెడ్డి,ఐతరాజు పర్వతం, ఐతరాజు శ్రీశైలం, సోషల్ మీడియా కన్వీనర్‌లు దోటీ కరుణాకర్,బండారు శ్రీనివాస్, పందుల సురేష్, గురిజ శ్రవణ్, బోయపర్తి సైదులు,బోయపర్తి సురేందర్, కట్కూరి శంకర్,కందుల లింగస్వామి,ధాం నర్సింహ, మొగుదాల వసంత్ గౌడ్, ఖమ్మంపాటీ నర్సింహ, జక్కుల మల్లేష్,వంటెపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**నూతనకల్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక



రామారావు జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, నాయకులు చూడి లింగారెడ్డి, గాడుదుల లింగరాజు, బిక్కీ బుచ్చయ్య, కొచ్చర్ల బాబు, మొగుళ్ల వెంకన్న, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, మధు,కనకటి మహేష్, మహేశ్వరం మల్లికార్జున్, వీరు యాదవ్, యాదగిరి, పాండు మల్లయ్య, సత్తిరెడ్డి, సతీష్ సాయి, మహేష్, విజయ్, యాకుబ్ చారి, సురేందర్ వెంకటాచారి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**చండూరు :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి



కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు చండూరు మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు చౌరస్తాలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు. కెసిఆర్ అని ఉద్యోగ, ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా నిలపడంలో విశేష కృషి చేసిన నాయకుడు, రాబోయే రోజుల్లో బంగారు తెలంగాణ మార్గదర్శకులు యువతకు ఆదర్శప్రాయుడు యంగ్ డైనమిక్ లీడర్ కేటీఆర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న,అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ ,యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, మాజీ కౌన్సిలర్లు అనపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, గుండమల్ల శ్రీనివాస్, తేలుకుంట్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల జానయ్య, మాధగోని వెంకటేశం, జక్కలి రవీందర్, ఈరిగి రామకృష్ణ, చొప్పరి దశరథ, కంబాలపల్లి వెంకన్న, బోయపల్లి రమేష్, బోడ శ్రీకాంత్, ఈడుకోజు నాగరాజు, ఈరిగి రామన్న, చిలువేరు నరేష్, నెల్లూరు శీను, బేరిచంద్రయ్య, హరినాధరావు, పనస లింగస్వామి, పున్న సైదులు, రాపోలు జగదీష్, మహమ్మద్ గౌస్ బాయ్, ఎండి అజీమ్, యాదగిరి, వీరమల్ల స్వామి, దొంతగోని వెంకటేష్, గురిజ నాగరాజు జోరిగల వెంకన్న, గణేష్, శ్రవణ్, వినోద్, అహ్మద్, భూతరాజు గిరి, లోకేష్, అంజనాచారి, ఉపేందర్ రావు,పవన్ సాయి, కురుపాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండల కేంద్రంలోని గురువారం బిఆర్ఎస్ మండల



పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖమాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగర్ రమేష్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో సుంకరి అజయ్ కుమార్, కందిమండ సత్యం, కోళ్ల ఉపేందర్, నర్రా వెంకట్ రెడ్డి, ఎల్పి రామయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** అనుముల మండలంలోని హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



నివాసంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు అనుముల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, హాలియా పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. కేక్ కట్ చేసిన అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ గౌరవ సలహాదారులు సుందర్ రెడ్డి, కొత్తపల్లి మాజీ ఎంపిటిసి ఉర్లుగొండ వెంకటయ్య, మాజీ సర్పంచులు చెదిరబెల్లి రాములు, ఎడవల్లి నాగరాజు, మజ్జిగ వెంకట్రాం రెడ్డి, చేగుండు కృష్ణ, సురభి రాంబాబు, పొదిలా శ్రీనివాస్, సైదాచారి, బందెల సైదులు, జానకిరాములు,రాంబాబు, మహేష్ బాబు, పిచ్చయ్య, నరేష్, వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీనివాస్, పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** పట్టణంలోని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్‌కుమార్



ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం రైతు కూలీల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియ జేశారు. కార్యక్రమంలో శోభన్‌బాబు, అరిబండి సురేష్‌బాబు, పల్లెపంగ నాగరాజు, పెరుమాళ్ల సతీష్‌కుమార్,షేక్ నాగుల్‌మీరా, శివకుమార్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల పట్టణంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను



గురువారం ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరబండి సురేష్‌బాబు పాల్గొని కేక్‌కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి తెలంగాణలో అగ్రగామిగా నిలిపిన ఏకైక నాయకుడు కేటీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐటీ రంగాన్ని నాశనం చేస్తుందని, ఏదో చేస్తామంటూ మార్పు తెస్తామంటూ అధికారంలోకి వచ్చి మార్పుల మాట ఏమోగానీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కల్తీ లిక్కర్, మట్టి , ఇసుక మాఫియా ఎక్కువ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో దొండపాటి అప్పిరె డ్డి, నాగండ్ల శ్రీధర్ ,చిత్తలూరి సైదులు,గుర్రం మార్కండేయ, చెన్నబోయిన సైదులు, పిచ్చిరెడ్డి, అనంత శ్రీను, నవీన్‌కుమార్, నాగరాజు, రాజేష్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా



ఉండాలని బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. గురువారం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో ఆయన పాల్గొని కేక్‌కట్ చేసి బిఆర్ఎస్ శ్రేణులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచపటంలో నిలిపిన ఘనత కేటీఆర్‌కే దక్కిందన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, కెఎల్‌ఎన్‌రెడ్డి,బెల్లంకొండ అమర్‌గౌడ్, జక్కుల నాగేశ్వరరావు, అబ్దుల్ నభీ, పచ్చిపాల ఉపేందర్,వీరబాబు,అద్దంకి సైదేశ్వరరావు,కీత జయమ్మధనమూర్తి, షేక్ అలీ, పత్తిపాటి రమ్యనాగరాజు, చీకూరు రాజారావు, వీరమల్ల సుందరయ్య పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్



ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఐటీ రంగంలో కీలక పాత్ర పోషించారని, కార్యకర్తలకు అండగా ఉండి ఆపదలో ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, శ్రీహరి, రామ్ సైదులు, కడియం స్వప్న, మేకల శోభన్‌బాబు, కడియం నళిని వెంకటరెడ్డి, బొలిశెట్టి సుధీర్, గాలి రామకృష్ణ, కుసుమ శ్రీనివాసరెడ్డి, మన్సూర్‌అలీ, మీసాల వెంకన్న పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల మండలకేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టి కార్యలయంలో మాజీమంత్రి, పార్టీవర్కింగ్‌ప్రెసిడెంట్‌కేసిఆర్ నలభై ఎనిమిదవ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు గిర్కంటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కన్వినర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విదంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకోచ్చి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాది కల్పించిన నాయకుడు కేటిఆర్ అని అన్నారు. కేటిఆర్ ఆయుఆరొగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డి మాధవరెడ్డి,మాజీ జడ్పిటిసి పి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు సి బాలరాజు, వై యోగానందం, యం మహేశ్వర్ రెడ్డి నాయకులు ఎ క్రిష్ణ, కె పర్వతాలు, యం శ్రీనివాస్, నర్సింహ, డి గోవర్ధన్ రెడ్డి, శంకర రెడ్డి , సత్యనారాయణ, బాలరాజు, శేఖర్ తదితరులు పాల్గోన్నారు.



# హరితవనాల మొక్కలు వృక్షాలు అయ్యేలా కాపాడుకోవాలి





- భూ భారతి ఆర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- బోర్ వెల్ రీఛార్జి నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల పెంపు
- మండలంలోని కేజీబివి, ఎంపిపిఎస్, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నూతనకల్, మేజర్‌న్యూస్ : హరిత వనంలోని మొక్కలు నాటడంతోపాటు వాటిని వృక్షాలు అయ్యేలా కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని 365 జాతీయ రహదారిపై మొక్కలు నాటి మాట్లాడారు. అంతకుముందు మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో గ్రామపంచాయతీలోని రీఛార్జి బోర్ వెల్‌ని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను, మండల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షం ద్వారా వచ్చిన నీటిని బోర్వెల్ వద్ద చుట్టూ గోడ నిర్మించి గుంటలో 20 ఎంఎం, 40 ఎంఎం, 60 ఎంఎం కంకర నింపి, ఇసుక పరిచి బోర్ కేసింగ్ పైప్‌కి రంధ్రాలు పెట్టి చుట్టూ మెష్ జతపర్చటంతో వర్షపు నీరు శుద్ది చేయబడి బోర్‌లోకి వెళ్తుందని దీనితో బోర్‌లో నీరు ఎక్కువ మొత్తంలో లభ్యం అవుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో కలెక్టర్ 10 వ తరగతిలో జరుగుతున్న మ్యాథ్స్ క్లాస్‌కి వెళ్ళి విద్యార్థులను మోడ్, మీన్, మీడియన్‌ల పై ప్రశ్నలు అడగగా విద్యార్థులు సమాధానాలు చెప్పగా సంతృప్తి వ్యక్తం చేశారు. మ్యాథ్స్ ఎక్కువ ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకి సూచించారు. పాత బుక్స్, సామాగ్రి జాగ్రత్తగా భద్ర పర్చాలని ఉపాధ్యాయులకి సూచించారు. విద్యార్థులకి ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనము, వంట గది లోని సామాగ్రి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న చెత్త, కూరగాయల ద్వారా కంపోస్ట్ ఎరువు తయారు చేసి



మొక్కలకి వేయాలని తెలిపారు.అలాగే పాఠశాల శుభ్రం చేసి ట్రాక్టర్ ద్వారా చెత్త తరలించాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి చలమయ్యను అదేశించారు. కంప్యూటర్ ఆపరేటర్ కావాలని ఎస్ఓ కలెక్టర్ దృష్టికి తీసుక రాగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేజీబివి ఆవరణలో పూల మొక్కలు వేయాలని అన్నారు. ఆర్ఓ ప్లాంట్‌ని వారానికి ఒక్కసారి క్లోరినేషన్ చేసి శుభ్రం చేయాలని అన్నారు. పాఠశాలలో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని పరిశీలించారు. తదుపరి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లను కలెక్టర్ సందర్శించారు. పిల్లలను పేర్లు అలాగే బొమ్మలు చూపెట్టి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బాగా ఆక్టివ్‌గా ఉన్నారని కితాబుపలికారు. అలాగే బాలింతలు, గర్భిణీల వివరాలను ఎస్ఏఎం, ఎంఏఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఫెర్టిలైజర్ దుకాణంను, తహసిల్దార్ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. మహిళా సంఘాలు నిర్వహించే ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. యూరియా, దుక్కి మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకొని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన రైతు బాణాల వెంకటరమణని మీకు ఎంత పొలం ఉంది, ఎన్ని దుక్కి కట్టలు,ఎన్ని యురియా కట్టలు తీసుకున్నారని అడిగి తెలుసుకున్నారు.స్టాక్ ను పరిశీలించి గోడల చుట్టూ ఒక అడుగు వదిలేసి కింద వరిపొట్టు పోసి మందు కట్టలు స్టాక్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి ఆర్జీలపై సమావేశం నిర్వహించి ఎన్ని బృందాలు క్షేత్రస్థాయిలో ఆర్జీలను పరిశీలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రెండు బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నాయని రెవిన్యూ సదస్సులలో 2587 ఆర్జీలు వచ్చాయని, 517 ఆర్జీలకి నోటీసులు జారీ చేశామని తహసిల్దార్ కలెక్టర్‌కి వివరించారు. కార్యాలయానికి వచ్చిన లింగంపల్లి, పెదనెమిల గ్రామాల రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనంలో మేను అమలు చేస్తున్నారా, బుక్స్ ఇచ్చారా, ఉపాధ్యాయులు అర్థమయ్యేలా బోధిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఏవో మురళి బాబు, డిటి వంశీరాజు, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, కేజి బివి ఎస్ఓ మాధవి, కార్యదర్శులు చలమయ్య, సత్యవతి, ఉపాధ్యాయులు మోతిలాల్, కృష్ణవేణి, రాములు, టీఏ సంపూర్ణ, అంగన్వాడి ఉపాధ్యాయులు సంధ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రమ్స్‌తో వరి విత్తనాలు వెదజల్లిన పొలాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : డ్రమ్స్‌తో వరి విత్తనాలు వెదజల్లిన వరి పొలాన్ని పరిశీలించిన పెన్‌పహాడ్ మండల వ్యవసాయ అధికారి బానోత్ అనిల్ కుమా ర్ నాయక్ మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో డ్రమ్స్ లీడర్ పద్ధతిలో వరి సాగుచేసిన రైతుల పంట పొలాలను బుధవారం పరిశీలించినారు. రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చినారు. రైతులకు కలుపు నివారణకు, పిచికారి మందులు వాడటంపై, యూరియా అడుగు మందు వాడకంపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.అనిల్ కుమార్, ఏఈఓ మురళి, రైతులు చిన్న బాబు,మట్టయ్య, దామోదర్ రెడ్డి, రమణారెడ్డి, నాగిరెడ్డి గ్రామానికి చెందిన రైతు సోదరులు పాల్గొన్నారు.

## వీధులలో నీటి నిలువ

### మురికి కంపు కొడుతున్న డ్రైనేజీ కాలువలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయతీలో డ్రైనేజీలు పూడిక తీయకపోవడంతో మురికి కంపు వాసన కొడుతున్నాయి, గ్రామపంచాయతీ అతి సమీపములో మెయిన్ రోడ్డు డ్రైనేజీలలో పూడిక తీయక పోవడంతో మురికి నీటి నిలువతో దోమలతో ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే పరిస్థితి ఏర్పడింది, దోమలు విపరీతంగా ఉండటంతో ప్రజలు నానా రకాలుగా వేతన పడుతున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మాచారం గ్రామపంచాయతీ పరిధిలోని మహారాజుల కాలనీలో పల్లె పంగి గోపయ్య ఇంటిముందు వీధిలో భారీగా నీటి నిలువ ఉండడంతో దోమలు, చిన్నచిన్న తోక పురుగులు, నిల్వ ఉన్న నీటిలో ఉండటం వలన అవి ప్రజలను దోమలు కుట్టడంతో అనారోగ్యం పాలవుతున్నారు. అదే



బజారుకు కాలనీకి చెందిన ఇటికల సురేందర్‌కు బుక్క ఏలే రాజుకు గత మూడు రోజుల నుండి విపరీతమైన జ్వరం వస్తుందని వారు మన సాక్షి దినపత్రిక ప్రతినిధి ముందు తమ ఆవేదనను వెలిబుచ్చినారు. గతంలో ఎన్నిసార్లు పంచాయతీ కార్య దర్శి దరఖాస్తు రూపంలో విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని పలువురు గ్రామ ప్రజలు తమ ఆవేదనను వెలిబుచ్చినారు. రామాలయం నుండి గ్రామపంచాయతీ ఆఫీస్ వరకు డ్రైనేజీ కాలువలలో పూర్తిగా పూడిపోయినాయని ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైనేజీ కాలవలలో పూడిక తీయించడంలో కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నదని పలువురు గ్రామ ప్రజలు ఆరోపించినారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సురేందర్, బొక్క సున్నిత, ఇటికల పుల్లయ్య, మందుల రమేష్, చిత్రం శ్రీకాంత్ తదితరులు తమ ఆవేదనను వెలిబుచ్చినారు.

## మోడీ అనుకూలమైన కార్పొరేట్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కిట్ రేట్స్

### కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి వెంకట్ పిలుపు




బీబీనగర్,మేజర్,న్యూస్ ః నాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా నినాదంతో జరిగిని పోరాట స్పూర్తితో నేడు మోడీ ప్రభుత్వ అనుకూలమైన కార్పొరేట్స్‌కు వ్యతిరేకంగా ఆగస్టు నెలంత దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కిట్‌కార్పొరేట్స్ కార్యక్రమంలో పేదలు, వ్యవసాయ కార్మికులు,కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో పీఆర్‌జీ ఫంక్షన్ హాలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కమిటీ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చాలా దారుణంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చి దేశ సంపదను వారికి దోచిపెట్టే విధంగా కీలకమైన వ్యవసాయ రంగాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు.బహుళ జాతి కంపెనీలకు తలొగ్గి మన వ్యవసాయాన్ని దివాళి తీయించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఆమెరిక వ్యవసాయ ఉత్పత్తులు మన దేశంలోకి వస్తే ఇక్కడ మన రైతులు పండించి పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.అదేవిధంగా దేశంలో మోడీ ప్రభుత్వం గ్రామీగా ఉపాధి హామీ పథకం కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని,కొలతల ద్వారా కూలీలకు డబ్బులు చెల్లిస్తున్న మోడీ ప్రభుత్వం ఎందుకు రోజుకు రెండుసార్లు పని ప్రదేశంలో కూలీలకు పోటో తీయాలని విధానాన్ని ప్రవేశపెట్టారని ప్రశ్నించారు.ఇప్పటికైన ఆవిధానాన్ని రద్దుచేసి సంవత్సరానికి 200 రోజుల పనిదానాలు కల్పించి రోజు కూలీ 800 రపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని ఎడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేపడతామని అందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రజా సంఘాలు కలిసి రావాలని వెంకట్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, బుర్రి ప్రసాద్,పద్మ, ఐలయ్య, వెంకటేశ్వరరావు, కొండమడుగు నర్సింహ,రాములు,జిల్లా అధ్యక్షులు యాదగిరి, బాలరాజు,సైదులు,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, స్వామి,గాదే శ్రీనివాస్, బిక్షపతి, యాదగిరి పాల్గొన్నారు.

# ధన్వంతరి క్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామ పరిధిలో గల ధన్వంతరి క్షేత్రంలో గురువారం హైదరాబాద్ కొత్తపేటకు చెందిన ఓజోన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అంతకుముందు ధన్వంతరి క్షేత్రంలో పెద్ద ఎత్తున ధన్వంతరి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధన్వంతరి క్షేత్రం నిర్వాహకులు కాటూరి శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ ధన్వంతరి క్షేత్రం తెలంగాణలోనే ఇక్కడ ప్రసిద్ధమని అన్నారు. మానవులకు వచ్చే వివిధ రకాల వ్యాధులు రోగాలను రూపుమాపే దైవం ధన్వంతరి దేవుడు అని అన్నారు. ప్రస్తుతం మనకున్న వైద్యులు అందరు కూడా ధన్వంతరి స్వరూపమే అని భావించాలని అన్నారు. ఇక్కడ ప్రతి అమావాస్య నాడు విశేషంగా ధన్వంతరి హోమం నిర్వహిస్తామని భక్తులు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి హాజరై హోమంలో పూజలో పాల్గొంటారని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ క్షేత్రాన్ని సందర్శించి తమకు ఉన్నటువంటి వ్యాధులను నయం చేసుకునే విధంగా స్వామివారిని పూజించుకుంటే స్వామివారు అనుగ్రహించి ఎవరికీ ఏ ఇబ్బందులు ఉన్నా తొలగిస్తారని అన్నారు. అదేవిధంగా ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు పాల్గొన్న వారికి వివాహం కాని వారికి వివాహం అవుతుందని ఏ కోరిక కోరుకున్న కోరికలు నెరవేరుతాయి అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదాన ప్రసాదం నిర్వహించారు. అనంతరం నిర్వహించినటువంటి ఓజోన్ ఆధ్వర్యంలో జరిపిన ఉచిత వైద్య శిబిరంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న భక్తులకు ఉచితంగా మందులు అందజేసి రిపోర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, క్యాంపు కోఆర్డినేటర్ భాస్కర్, వివేక్, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగురవేయాలి

## - సంస్థాగత ఎన్నికల మండల కన్వీనర్ దర్శనం వేణు కుమార్

## - మండల పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యశాల సమావేశం




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరవేయాలనీ సంస్థాగత ఎన్నికల మండల కన్వీనర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ ఓ ఫంక్షన్ హాల్ సంస్థాగత మండల స్థాయి కార్యశాల మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలంతా బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆశా బావం వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాల నుంచి దేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిండి కళాశాలలో వనమహోత్సవం



డిండి, మేజర్‌న్యూస్ : డిండి మండల కేంద్రంలోని దోంతినేని నర్సింహ్మా రావు ప్రభుత్వ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2ల ఆద్దర్యంలో వనమహోత్సవం ఘణంగా చేపట్ట్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల చే కళాశాల ఆవరణలో చెట్లను నాటించారు. ఎవరు నాటిని చెట్ల వారే బద్రపరిచే విదంగా వారికి దత్తత ఇచ్చినట్లు ప్రోగ్రామ్ ఆపిసర్ సంతోష్ కుమార్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఇష్టంగా ఈ కార్యక్రమంలో పాల్గోని చెట్లను నాటడం ఆనందంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆపీసర్ కృష్ణయ్య, ఆద్యాపకులు పాండురంగయ్య, అంజనేయులు, శ్రీరాములు, హనుమంతు, లంగస్వామి, జ్యాతి, కోకిల, మణికంత, జానయ్య, యాదగిరి విద్యార్థినీ విద్యార్థులు పాల్గోన్నారు.

# డిండి ఐటిఐలో సీట్ల భర్తికై ఆహ్వానం

## ప్రిన్సిపాల్ వీరపల్లి రాధాకృష్ణ

డిండి, మేజర్‌న్యూస్ ; డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా (ఐటిఐ)కేంద్రంలో ఎలక్ట్రిషన్, పిట్టర్, కొత్తగా వచ్చిన అడ్వాన్స్ కోర్సులలో చేరుటకు ఆవకాశం కలదని అర్హతలున్న ప్రతి వారు చేరవలసిందిగా ఆ సంస్త ప్రిన్సిపాల్ వీరవల్లి రాదకృష్ణ గురువారం ఓ ప్రకటలో కోరారు. రెండవ విడత సీట్ల భ ర్తి కోరకు పదవ తరగతి ఉత్తిర్ణులైన వారు పద్నాలుగు సం॥రాలు నిండినవారు ఆడ్మీషన్ కోరకు తేది 22-7-2025 నుండి 31-7-2025 లోగా ఆన్‌లైన్‌లో రిజిష్టేషన్ చేసుకొవల్సిందిగా కోరారు. రిజిష్టేషన్ కొరకు ఎస్ఎస్‌సి మేమె, 4 నుండి 10 వ తరగతి వరకు బోనాపైయిడ్, కుల ద్రువీకరణ పత్రాలు , ఇమేల్ ఐయిడి, పోన్ నెంబర్, పోటోలు ఇవ్వాలని తెలిపారు. ఆన్‌లైన్ చేసేముందు మేమె, ఆదార్‌కార్డులో పుట్టిన తేదీలు ఒకటే వుండాలని, ఆన్‌లైన్ అప్లికేషన్ చేయడానికి 100 రు॥లు ఆన్‌లైన్ ద్వార చేల్లించాలని తెలిపారు. మిగతా వివరాలకు సంస్తలో సంప్రదించాల్సిందిగా కోరారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్యారాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

## అంగరంగ వైభవంగా

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదా దేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్‌లోని తాసిల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తు తనిఖీ నిర్వహించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా భూభారతి రెవిన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతి పై సమీక్షించారు. ఈ యొక్క ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తాసిల్దార్ శ్రీనివాసులు డిప్యూటీ తాసిల్దారు ఆర్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.